జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
సోమవారం 24 11 2025
సంపుటి 1 సంచిక 4
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళాశక్తి రంగారెడ్డి జిల్లా డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి , షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , కార్పొరేషన్ చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహా రెడ్డి, కోదండరెడ్డి, అడిషనల్ కలెక్టర్

దశ, రంగారెడ్డి

# ఇన్నర్ రింగ్‌కు నిధులు మంజూరు





**డిసెంబర్‌లో ఉత్తర భాగం కోసం టెండర్లు.**

**ఉత్తర భాగం 161.5 కిమీ కాగా దక్షిణ భాగం 182 కి. మీ.**

**ఆర్ఆర్ఆర్ మొత్తం పొడవు 343.5 కిలోమీటర్లు. రూ.36 వేల కోట్లు ఖర్చు అంచనా.**

**హ్యామ్ పద్ధతిలో నిర్మించడానికి అధికారులు సిద్ధం**

**దశ, హైదరాబాద్:** తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులు వేగవంతం కానున్నాయి. కేంద్రం అనుమతితో డిసెంబర్‌లో ఉత్తర భాగం కోసం టెండర్లు పిలవనున్నారు. డిసెంబర్, 2025లో ఈ టెండర్లు పిలవనున్నారు.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం.. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ గ్రామం నుంచి యాదాద్రి జిల్లాలో ఉన్న రాయగిరి వరకు ఉంది. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ రహదారి నిర్మాణాన్ని 4 లేన్ల నుంచి ఆరు లేన్లకు మారుస్తూ నిర్ణయం తీసుకోవడమే కాక ఆమోద ముద్ర కూడా వేసింది. దీంతో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం అంచనా వ్యయం భారీగా పెరిగింది. దీని ప్రకారం.. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో నిర్మించబోయే 161.5 కిలో మీటర్ల ఆరు లేన్ల రోడ్డు నిర్మాణం ఖర్చు ఇప్పుడు రూ.15,627 కోట్లకు చేరింది. డిసెంబర్‌లో టెండర్లు ఆహ్వానించేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. అయితే గతంలో ఈపీసీ పద్ధతిలో టెండర్లు పిలవగా.. ఇప్పుడు హ్యామ్ మోడల్‌లో పనులు చేయనున్నారు.ఆర్ఆర్ఆర్ మొత్తం పొడవు 343.5 కిలోమీటర్లు. దీని కోసం రూ.36 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలానే ఈ రహదారి నిర్మాణాన్ని 2 భాగాలుగా విభజించారు. ఉత్తర భాగం 161.5 కిమీ కాగా దక్షిణ భాగం 182 కిలోమీటర్లుగా నిర్ణయించారు. ముందుగా ఉత్తర భాగం పనులు పూర్తి చేయాలని నిర్ణయించడమే కాక.. డీపీఆర్ కూడా సిద్ధం చేశారు. అయితే ముందుగా 4 లేన్లతో ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టాలని భావించారు. ఇందుకు మొత్తం రూ.7,104.06 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడమే కాక గతేడాది అనగా 2024 డిసెంబర్లోనే టెండర్లు పిలిచారు.అయితే నగరంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్ఆర్ఆర్ రోడ్డును ఆరు లేన్లుగా మార్చుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరిగింది. పెరిగిన అంచనాల ప్రకారం ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం రోడ్డు నిర్మాణానికి రూ.15,627 ఖర్చు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం 161.5 కిలో మీటర్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారిని.. హ్యామ్ పద్ధతిలో నిర్మించడానికి అధికారులు సిద్ధమయ్యారు. మొత్తం ఆరు ప్యాకేజీల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. టెండర్ దక్కించుకున్న సంస్థ రెండున్నర సంవత్సరాల కాలంలో పనులు పూర్తి చేయాలిన. అలానే 15 సంవత్సరాల పాటు రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలి.



# బీఆర్ఎస్ ఎందుకు కుప్పకూలింది?

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఓటమి... కేవలం పరాజయం కాదు ..పెద్ద రాజకీయ హెచ్చరిక.**
**ఎక్కడ తప్పు జరిగింది? కేసీఆర్ ఒక్క సభ కూడా చేయలేదు... క్యాడర్‌కు ఇది పెద్ద మైనస్**

**దశ , హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఎదుర్కొన్న ఓటమి... కేవలం పరాజయం కాదు. గత ఒక దశాబ్దంగా హైదరాబాద్‌లో పర్పుల్ రంగులో మెరుస్తూ వచ్చిన బీఆర్ఎస్‌కు ఇది పెద్ద రాజకీయ హెచ్చరిక. పార్టీ అంచనాలు, క్యాడర్ ఆశలు... ఏదీ నెరవేరలేదు. బీఆర్ఎస్ ఎందుకు గెల్చుకోలేకపోయింది? ఎక్కడ తప్పు జరిగింది? జూబ్లీహిల్స్ ఫలితం బీఆర్ఎస్‌కు పెద్ద జోల్ట్. పార్టీ పాకేజీ కూడా లేకుండా, ప్రణాళిక దూరంగా ఉండగా, కాంగ్రెస్ మాత్రం వ్యూహాత్మకంగా ముందుకు సాగింది. కానీ ఈ ఓటమి ఒక్క కారణంతో రాలేదు. అందులో దాగి ఉన్న ఎన్నో లోతైన రాజకీయ పొరపాట్లు... నాయకత్వానికి అసలు తలనొప్పిగా మారాయి. ప్రచారం మొత్తంలో కేసీఆర్ ఒక్క సభ కూడా చేయలేదు. క్యాడర్‌కు ఇది పెద్ద మైనస్. హరీష్ రావు దూరంగా ఉండాల్సి రావడం కూడా పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. పార్టీ పదేళ్లపాటు అధికారంలో ఉండి ఇంత తేలికగా వ్యవహరించిందన్న విమర్శలు వచ్చాయి.

ప్రచారం సమయంలో ఎక్కడికక్కడ గ్రూపులు, వేర్వేరు నేతలు వేరు వేరు కార్యక్రమాల్లో ... బీఆర్ఎస్ నేతల్లో ప్రచారం సమయంలో కనిపించాల్సిన జోష్ కనిపించలేదు. అంతర్గత అసమ్మతి బాగా బయటపడింది. కొంతమంది నాయకులు కాంగ్రెస్ అభ్యర్థికి సహకరించారని వచ్చిన ఆరోపణలు క్యాడర్‌ను మరింత నిరుత్సాహపరిచాయి. ఇది ఓటర్ల మైండ్ సెట్ లో నేరుగా ప్రభావం చూపింది. జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లు కీలకం... ఇది తెలియని విషయం ఏం కాదు. అయితే ప్రచారం చూస్తే ఆ వర్గానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రతినిధులు, గ్రౌండ్ యాక్టివిటీ ఏది కనబడలేదు. ఫలితం... ఆ వర్గం మొత్తం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపింది. ఉపఎన్నికల్లో డోర్‌టు డోర్ ప్రచారం అత్యంత కీలకం.

కానీ బీఆర్ఎస్‌కు అనేక ప్రాంతాల్లో బూత్ స్థాయి నాయకులు కనిపించలేదు.ప్రచారం ఈజీగా, నిర్లిప్తంగా సాగింది.కొన్నికాలనీల్లో ప్రచారం కనిపించలేదన్న వాస్తవం...ఓటర్లను పార్టీ దూరం చేసింది. నియోజకవర్గ అభివృద్ధి గురించి చెప్పాల్సిన సమయంలో...బీఆర్ఎస్ పూర్తిగా హైడ్రా కూల్చివేతల ప్రాపగాండాపైనే నడిచింది. ఇది నేరుగా ప్రజలకు ఎలాంటి సమస్య కలిగించిందన్న అంశం మాత్రం బలంగా కన్విన్స్ చేయలేదు.కేటీఆర్ ప్రసంగాలు కూడా డెవలప్మెంట్ కంటే రేవంత్ రెడ్డి పై అటాక్ మోడ్‌లోనే ఎక్కువగా కనిపించాయి. గోపీనాథ్ మరణం మిస్టరీలా కాంగ్రెస్ ప్రొజెక్ట్ చేయడంలో విజయవంతమైంది. సునీతపై దాడి చివరి రోజులలో మరింత పెరిగింది. ఈ కాంట్రవర్సీలను కౌంటర్ చేయడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది. మహిళా ఓటర్లను ఇది బాగా ప్రభావితం చేసింది. కేటీఆర్ చివరి రెండు రోజుల వరకూ ప్రచారంలో యాక్టివ్‌గా కనిపించలేదు.


ప్రచారం ఉన్నప్పుడు కూడా ఆయనలో కనిపించాల్సిన ఆత్మవిశ్వాసం, ధైర్యం—అవి పాక్షికంగా మాత్రమే కనిపించాయి. పార్టీని ఒంటరిగా మోసిన ఆయనపై ఈ ఓటమి ప్రభావం అత్యధికంగా పడే అవకాశం ఉంది. ఎన్నికల్లో డబ్బు పంపిణీ కీలక పాత్ర పోషిస్తుందని అందరికీ తెలిసిందే. కానీ జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పంచిందా? పంచలేదా?... ఈ అనుమానం ప్రజల్లో బలంగా వినిపించింది. ఈ గందరగోళం... సానుభూతి ఓటు కూడా కాంగ్రెస్ వైపు వెళ్లేలా చేసింది. మొత్తం మీద - ఇది ఒక్క ఉపఎన్నిక కాదు, బీఆర్ఎస్‌కు రెడ్ అలర్ట్. ఈ చిన్న ఎన్నిక... పెద్ద రాజకీయ సంకేతాలను ఇచ్చింది. పార్టీ బలం ఎక్కడ ఉంది? బలహీనత ఎక్కడ బయల్పడింది? ఏ నాయకులపై ప్రజలు నమ్మకం కోల్పోయారు? ఈ ప్రశ్నలకు సమాధానం అన్వేషించకపోతే... బీఆర్ఎస్‌కు రాబోయే రోజులు మరింత క్లిష్టమయ్యే అవకాశముంది. జూబ్లీహిల్స్ పరాజయం...బీఆర్ఎస్‌కు సైలెంట్‌గా అనిపించినా... రాజకీయంగా పెద్ద ప్రమాద సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీ వ్యూహం, నాయకత్వం, ప్రచార పద్ధతిపై సమగ్ర సమీక్ష అవసరం ఉందనే అభిప్రాయం బలపడుతోంది.



# తలుచుకుంటే భూకంపం : కేటీఆర్

**దశ, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలకు మరికొద్ది రోజుల్లో నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అధికార, విపక్షాలు కసరత్తు ప్రారంభించాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అధికార కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉంది. ఆ పార్టీ ఆ దిశగా ముందుకు వెళ్తుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సైతం ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీలోని బీసీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. బీసీ నేతల్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ గుర్తు లేని సర్పంచి ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే భూకంపం సృష్టిస్తామన్నారు. బీసీలను తక్కువ అంచనా వేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని.. మీ పీఠాలు కదిలి పోతాయని హెచ్చరించారు. బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంగా మారుతుందని ఆయన జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే.. అవసరమైతే సర్పంచ్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తామన్నారు. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజు దీక్షా దివస్‌గా జరుపుతున్నామని వివరించారు.

# డీసీసీ దక్కకపోవడంపై 'గుమ్ముల' అసంతృప్తి!



**దశ, నల్గొండ:** నల్గొండ డీసీసీ అధ్యక్ష పీఠం పున్న కైలాస్ నేతను వరించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఏఐసీసీ శనివారం ఏఐసీసీ శనివారం రాత్రి డీసీసీ అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. అధ్యక్ష పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డికి చివరకు నిరాశే ఎదురైంది. మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు అయిన గుమ్ములకు పదవి దక్కుతుందని ఆశించినా.. సీనియర్ నేత జానారెడ్డి చక్రం తిప్పడంతో పున్న కైలాస్ నేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియాకమయ్యారు. నల్గొండలోని మంత్రి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి డీసీసీ పోస్ట్ అడిగినా.. మంత్రి కోమటిరెడ్డి అనుచరడనే పేరు, కులం తనకు అడ్డుగా వచ్చిందన్నారు. కులం నా డీసీసీ పదవిని లాక్కుందని. కాంగ్రెస్ పార్టీలో వార్డు మెంబర్ కాకున్నా డీసీసీ కావొచ్చునన్నారు. సీనియారిటీ, నా సర్వీస్ ఎందుకు పనికిరాలేదని..ఎవరిని నొప్పించకుండా రాజకీయాలు చేస్తే పక్కకు పెట్టారన్నారు. అవసరమైనప్పుడు 5వేలమందితో ర్యాలీ తీశానని.. మా నాన్న ఎమ్మెల్యే నో, ఎంపీ నో అయితే నాకు ఎమ్మెల్యే పదవి వచ్చేదంటూ వ్యాఖ్యానించారు. తాను నమ్మిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఇది కాదని..రెడ్డి కులం డీసీసీకి అడ్డు అయితే వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పార్టీ లైన్ దాటకుండా పని చేయడం కోమటిరెడ్డి నేర్పారని.. అదే పద్ధతిలో రాజకీయాలు ఉంటాయన్నారు.

# తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

**దశ, ఢిల్లీ :** తెలంగాణ డీసీసీ లకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. మొత్తం 33 జిల్లాలకు, మూడు కార్పొరేషన్లకు(కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్)లకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.

## నూతన డీసీసీలు వీరే..

| | |
|---|---|
| ఆదిలాబాద్ | డాక్టర్ నరేష్ జాదవ్ |
| ఆసిఫాబాద్ | ఆత్రం సుగుణ |
| భద్రాద్రి కొత్తగూడెం | దేవి ప్రసన్న |
| భువనగిరి | బీర్ల ఐలయ్య |
| గద్వాల | రాజీవ్ రెడ్డి |
| హన్మకొండ | ఇనిగాల వెంకట్రామి రెడ్డి |
| హైదరాబాద్ | సయ్యద్ ఖలీద్ సహిపుల్ల |
| జగిత్యాల | నందయ్య |
| జనగాం | ధన్వంతి |
| జయశంకర్ | |
| భూపాలపల్లి | కరుణాకర్ |
| కామారెడ్డి | మల్లికార్జున ఆలె |
| కరీంనగర్ | మేడిపల్లి సత్యం |
| కరీంనగర్ కార్పొరేషన్ | అంజన్ కుమార్ |
| ఖైరతాబాద్ | మోహిత్ |
| ఖమ్మం | నూతి సత్యనారాయణ |
| ఖమ్మం కార్పొరేషన్ | దీపక్ చౌదరి |
| మహబూబాబాద్ | భూక్య ఉమ |
| మహబూబ్ నగర్ | సంజీవ్ ముదిరాజ్ |
| మంచిర్యాల | రఘునాథ్ రెడ్డి |
| మెదక్ | అంజనేయులు గౌడ్ |
| మేడ్చల్ | వజ్రేష్ యాదవ్ |
| ములుగు | పైడకుల అశోక్ |
| నల్గొండ | పున్న కైలాష్ నేత |
| నారాయణపేట | ప్రశాంత్ రెడ్డి |
| నాగర్ కర్నూల్ | చిక్కుడు వంశీ కృష్ణ |
| | నిర్మల్ బొజ్జు |
| నిజామాబాద్ | నాగేష్ రెడ్డి |
| నిజామాబాద్ కార్పొరేషన్ | |
| | పెద్దపల్లి |
| | రాజ్ ఠాకూర్ |
| రాజన్న సిరిసిల్లా | సంగీతం శ్రీనివాస్ |
| సికింద్రాబాద్ | దీపక్ జాన్ |
| సిద్దిపేట తుంకుంట | ఆకాంక్ష రెడ్డి |
| సూర్యాపేట | గుడిపాటి నర్సయ్య |
| వికారాబాద్ | దారా సింగ్ జాదవ్ |
| వనపర్తి | శివసేన రెడ్డి |
| వరంగల్ | అయూబ్ |



# దశ
నిజం.. నిర్భయంగా..

03
సోమవారం
24-11-2025
WWW.DASHANEWS.COM




## సాంస్కృతిక ఉత్సవాలలో జయ విద్యార్థుల ప్రతిభ

**దశ కోదాడ:** నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బజ్జూరి నర్సిరెడ్డి స్మారక బాలోత్సవ్ 2025, 6వ అంతర పాఠశాల సాంస్కృతిక ఉత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా జరిగిన వివిధ పోటీలలో జయ పాఠశాల కోదాడ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి, వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి, సోలో డాన్స్ లో ద్వితీయ బహుమతి, చిత్ర లేఖనంలో తృతీయ బహుమతి సాధించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగిజ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు. వేణు అభినందించారు. జయ విద్యార్థులు అంటే కేవలం ఐఐటీ కే పరిమితం కాదునీ అన్ని రంగాలలో రాణిస్తారని తమ ప్రతిభను ఇంతటితో ఆపకుండా భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షల్లో రాణించాలని తెలిపారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

- దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం
- డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు.

వేదిక స్టేజ్ శిలాఫలకం అతిథుల వసతి మీడియా సెంటర్ పార్కింగ్ రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు.

అనంతరం పత్రికా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని మంత్రివర్గం అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు. దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె.సుజాత, పాల్వంచ డీఎస్పీ కె.సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ బ్రతికివుంటే బీసీ లకు ఇంత అన్యాయం జరిగేదా.. బీసీ విద్యార్థి జేఏసీ

**దశ ఓయూ:** బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక లా కళాశాల లోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ నాయకత్వం లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నిన్న ఇచ్చిన జీవో. 46 ను వెనక్కి తీసుకోని బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ చట్టభద్దత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని వారు తెలిపారు.పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీ లకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లు ఇవ్వడం చాలా అన్యాయం అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ 42% అంశం పై గౌరవ ముఖ్య మంత్రి అఖిల పక్ష రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి దేశ ప్రధాన మంత్రి కి, రాష్ట్రపతి కి వినతిపత్రం ఇవ్వాలి. ఇండియా కూటమి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వం లో పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేట్ బిల్లు పెట్టి, తీర్మానం ప్రవేశం పెట్టి చర్చ పెట్టాలి అని వారు తెలిపారు. తెలంగాణ లోని బీసీ విద్యార్థి లోకమంత బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహా లో ఉద్యమం చేయకపోతే మనకు విద్యా, ఉద్యోగం రంగాలలో 42% రిజర్వేషన్ అమలుకు నోచుకోము అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ ల పై పార్లమెంట్ సమావేశాలలో మాట్లాడక పోతే బీసీ ఓట్లతో గెలిచిన ఎంపీ లు అంతా రాజీనామాలు చేసి,బీసీ రిజర్వేషన్ 42% అమలు కోసం మళ్ళీ ఎన్నికలలో పోటీ చేయాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్, అధ్యక్షులు, అధికార ప్రతినిధులు చేరాల వంశీ, నూక మధు, విద్యార్థి నాయకులు భూషన్, కంబాలపల్లి మహేష్, శివ, నగేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

- సుజాతనగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం టీఎస్ యుటిఎఫ్ టీచర్ భవన్ లో ఆదివారం సుజాతనగర్ మండల కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సి అమలు చేయాలని పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఐ ఎం ఎఫ్ ఎస్ ఆధార్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**సుజాతనగర్ మండల కమిటీ ఎన్నిక..**

అధ్యక్షులుగా జి.రాజారావు, జనరల్ సెక్రెటరీగా ఎం.రాందాస్, వైస్ ప్రెసిడెంట్లుగా జయబాయి, వీరభద్రమ్మ, ట్రెజరర్ గా బి.భాస్కరరావు, సెక్రటరీలుగా సుజాత, కృష్ణకుమారి, నరసింహారావు, పద్మ, సబ్ కమిటీ మెంబర్ గా బి.సీతారాం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మండల కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి.నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు తావూరియా, బిక్కు, దాసు, ఈరు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ సమాజం కోసం నిరంతర కృషి

- పండుగలు గౌరవించుకోవాలి
- కులమతాలకు అతీతంగా ముందుకు పోవాలి
- అభివృద్ధికి ఐక్యత ప్రధానం
- జమాతే ఇస్లామీ హింద్ సభ్యుల సూచన



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఆదర్శ పొరుగు, ఆదర్శ సమాజం అనే అంశంపై దేశ వ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్ పది రోజుల ఉద్యమ కార్యక్రమం చేపట్టిందని దీనిలో భాగంగా స్థానికంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జమాతే ఇస్లామీ హింద్ రుద్రంపూర్ రామవరం అధ్యక్షుడు అబ్దుల్ మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, మదార్ లు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న వారితో మంచితనంతో వ్యవహరించాలని అదే నిజమయిన దైవ భక్తి అని పేర్కొన్నారు. సాటి మానవులతో సద్భావనతో మెలిగేలా చేయడమే ఉద్యమం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. మానవులందరి సృష్టి కర్త ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులని వారికి ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా చూడాలని ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేస్తూ సమాజంలో మానవుల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండేలా ప్రేరేపించడం జరుగుతుందన్నారు.

## బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ఓయూ విద్యార్థి నేత బొల్లెపల్లి స్వామి గౌడ్



**దశ, ఓయూ:** కాచిగూడలో ఏర్పాటు చేసిన బిసి జేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ గా ఉస్మానియా యూనివర్సిటీ ముద్దు బిడ్డ అయిన పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్ బొల్లేపల్లి స్వామి గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనేక రాష్ట్ర స్థాయి ఉద్యమాలలో చాలా చురుకుగా స్వామి గౌడ్ పని చేసారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కేసులు కూడ ఎదుర్కొన్నారు. విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్ల కొరకు, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు పోరాడుతున్నారు. ఇటీవల గ్రూప్ 2 రద్దు చేసిన పోరాటంలో కీలక పాత్ర పోషించాడు. అలాగే పోలీస్ ఎస్ఐ పరీక్షలో 8 మార్కులు, కానిస్టేబుల్ పరీక్షలో 22 మార్కులు కలుపాలని పోరాటం చేసి విజయం సాధించారు, అదేవిధంగా మెడికల్ డీమ్డు యూనివర్సిటీలు రాష్టంలో రాకుండ అడ్డుకొని బిసి,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు మెడికల్ సీట్లలో రిజర్వేషన్లు కోల్పోకుండా పోరాటం చేశారు. రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన స్వామి గౌడ్. బీసీలకు విద్య, ఉద్యోగ మరియు రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ల కొరకు నా చివరి రక్తం బొట్టు ఉన్నంత వరకు బీసీ జాతి కోసం పోరాటం చేస్తానాని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కౌశిక్, శ్రవణ్, అరవింద్, లక్ష్మణ్, సుభాష్, విగ్నేష్, గణేష్,సైదులు, శివ యాదవ్, లింగస్వామి, శ్రీకాంత్, రమేష్, లింగాల మహేష్, వెంకట్ , రఘు, వంశీ, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరోస్ ఫౌండర్ & చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**దశ కోదాడ:** మునగాల మండలం కలకోవ గ్రామంలో స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ వ్యవస్థాపకులు డా,,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,IPS (VRS) గారి జన్మదిన వేడుకలను ఘనంగా స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ రాష్ట్ర నాయకులు మాతంగి యేసుబాబు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్,లు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిని చేశారు,వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్, వెద్యుకేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు హాస్టల్, గురుకులాలు,మెరుగైన సౌకర్యాలను విద్యార్థులకు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు,వారిని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారి సేవలను కొనియాడారు,ఈకార్యక్రమంలో కొంపెల్లి లింగయ్య,చెవుల వెంకన్న,చిర్రా శ్రావణ్, పాతకోట్ల విక్రమ్,వంశి, పాతకోట్ల గోవర్ధన్,గద్దల గిరి, తదితరులు పాల్గొన్నారు.




## ఊరురా ఇందిరమ్మ చీరల పండగ

**దశ, దౌల్తాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా చీరలు పంపిణీ ప్రారంభమైంది. తిర్మలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పడాల రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు గొడుగుపల్లి గ్రామంలో ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,కోనాపూర్ గ్రామంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంతో పాటు ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు.

**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**

మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలని మల్లేశంపల్లి ఐకేపీ సీసీ బాలరాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హిళలందరూ ఐక్యంగా ఉండడానికి ప్రభుత్వం ఇందిరా శక్తి పేరుతో చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఓ అనిత, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ముభారస్ పూర్ లో...**

ముబారస్పూర్ గ్రామంలో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి షాదుల్లా, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఎం శ్యా సుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , బిక్షపతి, అధ్యక్షుడు కొంగరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ కమిటీ సభ్యులు మరియు గ్రామ సీఏ కవిత పాల్గొన్నారు.







## సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నిరసన



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియుల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని వ్యతిరేకించారు. అనంతరం ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని కేంద్రంపై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీరణ వైపు తీసుకెళ్తుందన్నారు. కార్మికులను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుందని మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు.


Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPLANA, RNI Reg No. TGTEL/25/A4195.